జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను అలంపూర్ దేవస్థానం తరపున బుధవారం పాలక మండలి సభ్యులు కలిశారు. ఈవో పురేందర్‌కుమార్, ధర్మకర్తలు, ముఖ్యఅర్చకులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.
– అలంపూర్, ఫిబ్రవరి 7

జామా మసీదు కార్యదర్శిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

బాధితుడికి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పరామర్శ

వనపర్తి, ఫిబ్రవరి 7 : జిల్లా కేంద్రంలోని జామా మసీదు కార్యదర్శి అబ్దులుద్దీన్ ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బుధవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ గాయపడిన వ్యక్తికి కుటుంబమంతా అండగా నిలిచి మనోధైర్యం కల్పించాలని, అప్పుడే త్వరగా కోలుకుంటాడని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ అశోక్, బీఆర్ఎస్ నాయకులు నీలస్వామి, సయ్యద్, జమీల్, జోహెబ్, రాము, పాషా, నిరంజన్ పాల్గొన్నారు.

సాగునీటి పారుదలకు చర్యలు

● ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి

అయిజ, ఫిబ్రవరి 7: ఆర్డీఎస్ ఆయకట్టుకు సాగునీటి పారుదల సాఫీగా పారేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆర్డీఎస్ ప్రధానకాల్వ, డిస్ట్రిబ్యూటరీల్లో ముళ్ల పొదల తొలగింపు పనులను ఈఈ పరిశీలించారు. తెలంగాణ సరిహద్దులోని 12ఏ డిస్ట్రిబ్యూటరీ నుంచి చివరి డిస్ట్రిబ్యూటరీ 42 వరకు ప్రధాన కాల్వ గట్లు, డిస్ట్రిబ్యూటరీల్లో ఉన్న ముళ్లపొదల తొలగింపు పనులు చేపట్టామన్నారు. ప్రధానకాల్వ, డిస్ట్రిబ్యూటరీల్లో పేరుకుపోయిన షిల్టును తొలగించేందుకు చర్యలు చేపట్టామన్నారు. వానకాలం, యాసంగిలో కాల్వల్లో కొట్టుకొచ్చిన చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రధానకాల్వతోపాటు, డిస్ట్రిబ్యూటరీ కాల్వలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎస్కేప్ షెట్టర్లు, డిస్ట్రిబ్యూటరీల షెట్టర్లకు మరమ్మతులు చేపట్టి నీటివిడుదలకు సిద్ధంగా ఉంచాలన్నారు. ఆర్డీఎస్, తుమ్మిళ్ల పథకాల ద్వారా 87,500 ఎకరాలకు వానకాలంలో సాగునీటిని విడుదల చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక పరిధిలో నిలిచిన ఆర్డీఎస్ ప్రధాన కాల్వ ఆధునీకరణ పనులు పూర్తి చేసేందుకు కర్ణాటక అధికారులతో చర్చిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఈలు శ్రీనివాస్, రాందాస్ తదితరులు ఉన్నారు.

సాఫీగా రాజోళి మండల సమావేశం

రాజోళి, ఫిబ్రవరి 7: స్థానిక ఎమార్వో భవనంలో మండల సర్వసభ సమావేశాన్ని ఎంపీపీ మరియమ్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు సభలో వినిపించారు. అనంతరం ఆయా గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకొచ్చారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ.. సమస్యలపై అధికారులు దృష్టిసారించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఇటీవల సర్పంచుల పదవులు పూర్తి కావడంతో ఎంపీపీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ అభివృద్ధి పనుల్లో సహకరించిన అధికారులకు సర్పంచులు ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాజోళి కేజీబీవీ వడ్డేపల్లిలో నడుపుతుండగా.. అక్కడ వసతులు లేవంటూ ఎస్‌వో ఉండవెల్లి మండలంలోని కలుగోట్లకు మార్చాలని ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజోళిలోనే కొనసాగేలా తీర్మానం చేయాలని టీఎస్ యూటీఎఫ్ నాయకులు ఎంపీపీ మరియమ్మ, ఎంపీడీవో గోవిందురావు, మండల అధికారులకు విపతిపత్రం అందజేశారు.

నష్టపోయిన భూములకు పరిహారం పెంచాలి

వడ్డేపల్లి, ఫిబ్రవరి 7: భారత్‌మాల రోడ్డు పనుల్లో భాగంగా కొంకల, జూలేకల్ శివారులో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం పెంచాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాసీల్దార్ జ్యోతి బుధవారం ఘటనా స్థలానికి వెళ్లి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. నేషనల్ రహదారి 150సి పరిధిలో భూసేకరణ చట్టకింద తీసుకున్న భూములకు ఎకరా తరికి రూ.7.17లక్షలు, మెట్ట భూమికి రూ.4.50లక్షలు మాత్రమే ఇచ్చారని, ఇక్కడ సుమారు ఎకరాకు రూ.30 లక్షల నుంచి రూ.40లక్షల వరకు ధరలున్నాయని రైతులు పేర్కొన్నారు. పరిహారం పెంచాలని లేకంటే తీవ్రంగా నష్టపోతామని రైతులు రవిప్రకాశ్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, నాగన్న, భీముడు తదితరులు తాసీల్దార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. పొలానికి వెళ్లడానికి దారి, సర్వీస్ రోడ్డు, సాగునీటి కాల్వలకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు. భారత్‌మాల పనులు చేపడుతున్న సూపర్‌వైజర్ విష్ణేశ్వర్‌ను సర్వీస్ రోడ్డు ప్లాన్ చూపించాలని కోరగా.. సూపర్‌వైజర్ లేదని సమాధానమిచ్చాడు. రైతుల సమస్యను ఉన్నతాధికారులకు క్షుణ్ణంగా తెలియజేస్తానని తాసీల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాజమోహన్‌రెడ్డి, రఘు, రామారావు, సోమేశ్వర్‌రెడ్డి, బ్రహ్మంరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

వ్యక్తికి రిమాండ్

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 7 : జిల్లా కేంద్రంలో రెండు బైక్‌లను స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ ఎస్సై జయన్న తెలిపారు. జిల్లా కేంద్రంలోని కొత్తకోట రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని బైక్‌ను అదుపులోకి తీసుకొని వాహనదారు నాగరాజును విచారించినట్లు తెలిపారు. నాగరాజు ఇప్పటికే మరో బైక్ దొంగతనానికి పాల్పడినట్లు విచారణలో తేలగా రెండు వాహనాలను రాణాకు తరలించి నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

భాగస్వాములు కావాలి

పెద్దమందడి, ఫిబ్రవరి 7 : గ్రామాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రత్యేకాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీశ్ అన్నారు. బుధవారం మండలంలోని అల్వాలలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధిలో పార్టీలకతీతంగా ప్రజలు సహకరించాలన్నారు. గ్రామంలోని పారిశుధ్య చర్యలు చేపట్టాలని, డ్రైనేజీలు, రోడ్లు శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-319433-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

నెలాఖరుకు మిల్లర్లు బియ్యం అందించాలి

● వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
● రైస్‌మిల్ అసోసియేషన్ సభ్యులతో సమీక్ష

వనపర్తి, ఫిబ్రవరి 7 : జిల్లా నుంచి కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన బియ్యాన్ని రైస్ మిల్లర్లు ఫిబ్రవరి నెలాఖరుకు అందించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో సీఎంఆర్ రైస్ సేకరణపై అదనపు కలెక్టర్ తిరుపతిరావుతో కలిసి రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులతో ధాన్యం కొనుగోలు చేసి మిల్లర్లకు అందజేశామని, దానికి సరిపడే బియ్యాన్ని కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిందేనని లేకపోతే రెవెన్యూ రికవరీ యాక్టు ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మిల్లుల వారీగా 2021నుంచి ఇప్పటి వరకు ఇచ్చిన ధాన్యం ఎంత అనేది మిల్లుల వారీగా సమీక్ష నిర్వహించారు. సమీక్షలో అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్, ఉపాధ్యక్షుడు పరమేశ్, రైస్ మిల్లర్లు, డీటీలు పాల్గొన్నారు.

ప్రసూతి మరణ రేటు తగ్గించాలి

జిల్లాలో ప్రసూతి మరణాల రేటు జీరోశాతం అయ్యేలా వైద్యారోగ్యశాఖ అధికారులు పనిచేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా వైద్యారోగ్యశాఖ , శిశుసంక్షేమ శాఖ అధికారులతో ప్రసూతి మరణాలపై బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తహీనత, హైరిస్కు ఉన్న కేసులను ముందుగానే గ్రహించి తగిన వైద్య చికిత్స ,ప్రసూతి ప్రణాళిక ముందే చేసుకోవాలని సూచించారు. హైరిస్కు కేసులు ఏమైనా ఉంటే తప్పనిసరిగా జీజీహెచ్‌కు రెఫర్ చేయాలని సూచించారు. ఆశలు , ఏఎన్ఎంలు గృహ సందర్శన చేస్తున్నారా లేదా అనే విషయంపై మెడికల్ ఆఫీసర్లు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. స్కామ్, మ్యామ్ పిల్లలు, రక్తహీనత కలిగిన గర్భిణుల నివేదికలు, అంగన్‌వాడీలు, ఆశవర్కర్ల నివేదికలు వేర్వేరుగా ఉంటున్నాయని, ఇద్దరి రిపోర్టులు ఒకే విధంగా ఉండేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అంతకుముందు అక్టోబర్ 7, 2023న ప్రసవానంతరం చనిపోయిన దుప్పల్లి గ్రామ నివాసి బాలింత ప్రత్యూష, మదనాపూర్ పీహెచ్‌సీలో డిసెంబర్16 న ప్రసవానంతరం చనిపోయిన బాలింత మనీషా భర్త జి.శ్రీను, తోమాలపల్లి, పెబ్బేరు మండలంలోని కేసులపై సమీక్ష నిర్వహించారు. మరణానికి గల కారణాలు, గైనకాలజిస్ట్ కేస్ షీట్, ఆశ, ఏఎన్ఎం, బాధితుల తరుపున బంధువుల వివరణ తీసుకొని పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రసూతి మరణాలు జరగటానికి వీలు లేదని, ముందుగానే ప్రసూతి ప్రణాళిక చేసుకొని మాతా శిశు ప్రాణాలు కాపాడాలని వైద్యులను ఆదేశించారు. వైద్యుల నిర్లక్ష్యంతో మృతిచెందినట్లు తెలిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి జయచంద్రమోహన్, జిల్లా సంక్షేమ అధికారి రామ మహేశ్వరిరెడ్డి గైనకాలజిస్ట్ హెచ్ఓడీ అరుణకుమారి, ఎన్‌సీడీ ప్రాజెక్టు ఆఫీసర్ రాంచందర్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు, ఇమ్యూనైజేషన్ అధికారి పరిమళ, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై పర్యవేక్షణ ఉండాలి

జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు , మరుగుదొడ్లు, ఆట వస్తువులు వంటి సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ, సీడీపీవో అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అంగన్ వాడీలకు సంబంధించి టీచర్లు, సూపర్‌వైజర్లలతో అధికారులు ప్రతివారం రివ్యూ నిర్వహించాలన్నారు. ఫిబ్రవరి 7 నుంచి 14 వతేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించనున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా అంగన్‌వాడీల పరిశుభ్రత సందర్శన ఉండేవిధంగా ఒకరోజు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి రామమహేశ్వర్ రెడ్డి, సీడీపీవోలు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లతో మాట్లాడుతున్న వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు

ఇటిక్యాల, ఫిబ్రవరి 7: ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో నూతనంగా సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి రూ.కోటి10లక్షలు మంజూరైనట్లు పీఆర్ ఏఈ పాండురంగ తెలిపారు. 20గ్రామాల్లో 24పనులకు నిధులు ఖర్చుచేయనున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు.

దొంగకు దేహశుద్ధి

కొత్తకోట, ఫిబ్రవరి 7 : కొత్తకోట పట్టణ శివారులోని వ్యవసాయ బోర్ల వద్ద కొంత కాలంగా విద్యుత్ వైర్లు చోరీకి గురవుతున్నట్లు రైతులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బుధవారం ఓ దొంగ బోర్ల వద్ద వైర్లను కట్ చేస్తుండగా గమనించిన రైతులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించగా వారు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సదరువ్యక్తిని ఏఎ దొంగతనాలు చేశాడో విచారిస్తున్నామని ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపారు.

గద్వాల సీఐగా టాటా బాబు

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 7 : గద్వాల నూతన సీఐగా టాటా బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సీఐగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సాధారణ బదిలీలో భాగంగా తాండూరు సర్కిల్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎస్సీ సీఐగా విధులు నిర్వహిస్తున్న టాటా బాబును గద్వాల సీఐగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భేదాభిప్రాయాలు లేకుండా కృషి చేస్తానన్నారు. గద్వాల, గద్వాల రూరల్, ధరూర్, కేటీదొడ్డి, గట్టు ఎస్సైలు సీఐని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఉండవెల్లి ఎస్సైగా శ్రీనివాసులు

ఉండవెల్లి, ఫిబ్రవరి 7: ఉండవెల్లి ఎస్సైగా శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా మూసాపేట పీఎస్ నుంచి ఉండవెల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై బాలరాజు బల్మూర్‌కు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి మండలంలోని సమస్యాత్మక గ్రామాలు, లాండ్ ఆర్డర్, కేసుల వివరాలను వివరించారు.

విద్యార్థులకు టాటలెంట్ టెస్ట్

గోపాలపేట, ఫిబ్రవరి 7 : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయా పాఠశాలల విద్యార్థులకు బుధవారం 'సుస్థిర భవిష్యత్ కోసం సైన్స్' అనే అంశంపై టాలెంట్ టెస్టుతో పాటు పెయింటింగ్, కవిత్వం, పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కవిత్వంలో బాబూలాల్, ఉపన్యాసంలో శైలజ, పాటల పోటీలో శిరీష, పెయింటింగ్‌లో సుమశ్రీ విజేతలుగా నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు రమాకాంత్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 7: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన బుధవారం ఇటిక్యాల పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఎస్సై వెంకటేశ్ కథనం ప్రకారం.. మల్దకల్ మండలం కుర్తిరావులచెర్వుకు చెందిన స్నేహితులు వెంకటేశ్(26), రాఘవ కలిసి బైక్‌పై షాద్‌నగర్‌కు బయలుదేరారు మార్గమధ్యంలో ఎర్రవల్లి మండలంలోని గోషాల వద్ద రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుకనుంచి ఢీ కొట్టి వెంకటేశ్ అక్కడిక్కడే మృతిచెందాడు. రాఘవకు గాయాలు కాగా.. గద్వాల దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

● ఎస్పీ రితి రాజ్ ● ముగ్గురికి రిమాండ్

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 7 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నచిన్న తప్పిదాలతో సైబర్ నేరాలకు గురై డబ్బును పోగొట్టుకోవద్దని ఎస్పీ రితి రాజ్ బుధవారం సూచించారు. జిల్లా కేంద్రంలో కొందరికి ఫోన్ చేసి క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుకోవాలని సూచిస్తూ లింక్‌ను పంపి దానిని క్లిక్ చేసిన వెంటనే నేరస్తులు బాధితుల నుంచి ఓటీపీ తెలుసుకొని మూడు దశల్లో రూ. 25,490 దోచేశారు. అలాగే ఇన్‌స్టాగ్రాంలో ఓ నేరస్తుడు తాను ఆర్మీ అని చెప్పి తక్కువ రేట్‌లో మొబైల్ అమ్ముతున్నానని చెప్పి జిల్లా కేంద్రానికి చెందిన ఒక బాధితుడితో రూ.8,100 డబ్బులు ఆన్‌లైన్ ద్వారా కాజేశాడు. ఈ నేరాలపై పోలీసులు కేసు నమోదు చేసి ఝార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన ముగ్గురు నేరస్తులను పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం వారిపై పీటీ వారెంట్ అమలు చేసి మహబూబ్‌నగర్ జైలుకు రిమాండ్‌కు చేసిన్నట్లు తెలిపారు.

సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి

పెద్దమందడి, ఫిబ్రవరి 7 : విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకొని భవిష్యత్‌లో శాస్త్రవేత్తలుగా ఎదగాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైన్స్ పై పాటలు, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఈ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించడంతోపాటు సైన్స్‌పై విద్యార్థులకు ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి ఈశ్వరాచార్యులు, సైన్స్ ఉపాధ్యాయులు మల్లికార్జున్, విష్ణు, ఖాదర్ పాషా, పాఠశాల హెచ్ఎం సుదర్శన్‌గౌడ్ ఉన్నారు.

పక్కదారి పడుతున్న 'ప్రత్యేక' పాలన

● ట్యాంకర్ నీటిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మకం

కొత్తకోట, ఫిబ్రవరి 7 : ప్రత్యేకాధికారుల పాలన గాడి తప్పుతుంది. ఇందుకు నిదర్శనం మండలంలోని పాలెం గ్రామంలో మంగళవారం రాత్రి ఓ వ్యక్తికి గ్రామ పంచాయతీతో ట్యాంకర్ నీటిని రూ. 500 తీసుకొని కార్యదర్శి అమ్ముకుంటున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బాలకొండయ్య ఆలయం వద్ద సిమెంట్ పని ఉందని, ట్యాంకర్ నీరు అవసరం ఉందని కార్యదర్శి చెప్పి నగదు అందజేసి మరో వ్యక్తి పేరు మీద రసీదు రాయించి తీసుకెళ్లాడు. అయితే రసీదు కూడా ఐదో నెలలో రాసినట్లుగా ఉన్నదని చెబుతున్నారు. ఈ విషయంపై గ్రామ కార్యదర్శికి ఫోన్‌లో వివరణ కోరగా బాలకొండయ్య ట్యాంకర్ నీరు అవసరముందని చెప్పి మరో వ్యక్తి పేరు మీద రసీదు తీసుకుంటానని చెప్పారు. అందుకు రసీదు కూడా రాశానని పొరపాటున నెల తారు మారు రాశానన్నారు.

టేస్‌మెంట్‌కు జీపీ ట్రాక్టర్‌ను వాడుకుంటున్న దృశ్యం

మహిళలకు అవగాహన కల్పించాలి

గద్వాలటౌన్, ఫిబ్రవరి 7 : మాతృమరణాల కారణాలపై మహిళలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మాతృమరణాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు మంచి పోషకాహారం తీసుకునేలా చూడాలన్నారు. ఉచిత సేవలు, వైద్య పరీక్షలపై అవగాహన పెంచాలన్నారు. సాధ్యమైనంత మేరకు ప్రమాద లక్షణాలను గుర్తించాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. అలాంటి లక్షణాలు ఉన్న వారిని వెంటనే దవాఖానలో చేర్పించి నిపుణులైన వైద్యులతో చికిత్స చేయించడంతో మాతృమరణాలు అరికటకట్టవచ్చునని అభిప్రాయపడ్డారు. సమావేశంలో డాక్టర్ స్రవంతి, అనురూప, నర్సింహులు, ప్రసూనరాణి పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీయాలి

అయిజ, ఫిబ్రవరి 7: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని మున్సిపల్ చైర్మన్ దేవన్న, కమిషనర్ నిత్యానంద్ సూచించారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 24న పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్, క్విజ్ పోటీల కరపత్రాలను విడుదల చేశారు. ఉపాధ్యాయులు చక్కటి ఆలోచనలతో విద్యార్థులను సైన్స్, క్విజ్ పోటీలపై ఆసక్తి పెంపొందించేందుకు టాలెంట్ టెస్ట్, క్విజ్ పోటీలు నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఉపాధ్యాయుల ఆర్థిక సహాయ సహకారాలతో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు శేషఫణి శర్మ, రాజేశ్వర్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, భాస్కర్, తిమ్మప్ప పాల్గొన్నారు.

రూ.12 కోట్లతో 'పుర' అంచనా బడ్జెట్

పెబ్బేరు, ఫిబ్రవరి 7 : 2024-25 ఏడాదిలో పెబ్బేరు మున్సిపాలిటీలో చేపట్టే అభివృద్ధి పనులు, నిర్వహణ నిమిత్తం రూ.12.08 కోట్ల అంచనా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది. బుధవారం చైర్‌పర్సన్ కరుణశ్రీ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సమావేశానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ మార్గాల నుంచి వచ్చిన ఆదాయం, పెట్టబోయే ఖర్చుల వివరాలను సమావేశంలో చర్చించి ఆమోదించారు. అంచనా ఆదాయం, ఖర్చు మొత్తాన్ని సరి సమానంగా చూపెట్టారు. రూ.12.08 కోట్ల అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో కమిషనర్ ఆదిశేషు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు హాజరయ్యారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ

అయిజ, ఫిబ్రవరి 7: పట్టణంలోని హరిహర జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రాక్టికల్స్‌ను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం భాగ్యలక్ష్మి, బాలరాజు బుధవారం తనిఖీ చేశారు. ప్రాక్టికల్స్‌ను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈనెల 15వరకు ప్రాక్టికల్స్ ఉంటాయని, 100మంది విద్యార్థులకుగానూ 98 మంది హాజరైనట్లు సీఎస్ శివశంకర్, డీవో కలీముల్లా తెలిపారు.

ఆలయంలో సంప్రోక్షణ

అలంపూర్, ఫిబ్రవరి 7: జోగుళాంబ ఆలయంలో ఈనెల 10వ తేదీ నుంచి నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం ఉభయ ఆలయాల్లో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి ఆలయ తలపులు మూసివేసి సాయంత్రం 6గంటల వరకు ఆలయంలో శుద్ధి, పవిత్రోత్సవ కార్యక్రమం చేపట్టారు. సాయంత్ర 6గంటల తర్వాత మంగళహారతి కార్యక్రమంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

విద్యాసామర్థ్యాలు పెంచాలి

పాన్‌గల్, ఫిబ్రవరి 7 : విద్యార్థుల కనీస విద్యాసామర్థ్యాలు పెంచాలని ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. మండలంలోని బుసిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలను ఎంఈవో బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుశాతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా తొలిమెట్టు కార్యక్రమం అమలుతీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మౌలిక భాషాగణిత సామర్థ్యాల సాధనపై ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

రాజోళి, ఫిబ్రవరి 7: రోడ్లపై వాహనాలను నడుపుతున్న ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంతోపాటు పెద్దతాండ్రపాడు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మైనర్లకు వాహ